క్లుప్తంగా

ఆర్ఐపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్లటౌన్: అక్రమాలకు పాల్పడిన సిరిసిల్ల ఆర్ఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల పౌర సంక్షేమసమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆదివారం కోరారు. ఆర్ఐపై ఎఫ్ఐఆర్ నమోదైనా ఆయనపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరుగుతుందన్నారు. కలెక్టర్ చొరవ చూపి ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

శృంగేరికి వెళ్లిన ప్రభుత్వ విప్

వేములవాడ: రాజన్న అభివృద్ధి పనుల నమూనాలతో ప్రభుత్వవిప్ ఆది శ్రీ నివాస్, సీఎం ఓఎస్డీ శ్రీనివాస్ ఆదివారం రాత్రి శృంగేరికి బయలుదేరి వెళ్లినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అనుమతులు పొందిన తర్వాత ఆగమశాస్త్ర అనుసారం ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

రాంరెడ్డి దంపతులకు సన్మానం


రాంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాంరెడ్డి మొదటిసారి ఐపీఎస్ హోదాలో ఆదివారం గ్రామానికి రావడంతో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని గాంధీ, అంబేడ్కర్, శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాంరెడ్డి దంపతులకు సన్మానించారు.

రైతుల ప్రత్యేక పూజలు



ముస్తాబాద్: శ్రీ శివకేశవుల ఆలయ చైర్మన్ ఎలుసాని దేవయ్య ఆధ్వర్యంలో రైతులు మండలకేంద్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ శివ కేశవుల ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం, రైతులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద చెరువుకు ర్యాలీగా తరలివెళ్లారు. చీర, సారెతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద చెరువులో గంగమ్మ పట్నంతో ఆలయ కమిటీ చైర్మన్ దేవయ్య పూజలు చేశారు. ఊరు వాడ సల్లంగా చూడాలని, పాడి పంటలు బాగా పండాలని కోరామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, జాల భిక్షపతి, మీస శంకర్, కంచం నర్సింలు, రాజు, నర్సింలు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామంలో పోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన రైతు రాజమల్లయ్య కూతురు రక్షిత శనివారం రూ.50 వేలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన మొంచారి గంగమ్మ ఇల్లు శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఇంట్లో గంగమ్మ నివాసముంటోంది. ఇటీవల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా తడిసిపోయి ఇల్లు కూలిపోయింది. మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ కూలిన ఇంటిని పరిశీలించి తహసీల్దార్ రామచంద్రం దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

11, 12న క్రీడాపోటీల ఎంపిక

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడపోటీల ఎంపికను ఈనెల 11,12 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి బన్నాజి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు 14 ఏళ్లనుంచి 17ఏళ్లలోపు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. 11బాలుర కబడ్డీ, వాలీబాల్, ఖోఖో అథ్లెటిక్స్ క్రీడాపోటీలు ఉంటాయన్నారు. 12వ తేదీన బాలికలకు కబడ్డీ వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సన్మానం



ఎల్లారెడ్డిపేట: జిల్లా ప్రధాన న్యాయస్థానం గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన కల్యాణ చక్రవర్తిని మండలకేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా స న్మానించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మద్దుల శ్రీపాల్‌రెడ్డి, సాదు సాయిరెడ్డి, నాగరాజు తదితరులున్నారు.


సిరిసిల్ల టౌన్ : బీవైనగర్‌లో ఆది శేషుడిపై గణనాథుడు


సిరిసిల్లటౌన్: గాంధీనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న నాయకులు, యవకులు


కోనరావుపేట: మామిడిపల్లిలోని మున్నూరుకాపు సంఘంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు

కొలువుదీరిన గణనాథులు

వినాయక చవితి వేడుకలను శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో శనివారం గణనాథులు మండపాల్లో కొలువుదీరారు. డప్పు చప్పుళ్ల మేళతాళాలు, చిన్నారుల కేరింతల మధ్య వినాయకల విగ్రహాలను మండపాలకు తరలించడంతో రోడ్లన్నీ సందడిగా మారాయి. వివిధ రూపాల్లో అలంకరించిన మండపాల్లో గణనాథులను నెలకొల్పగా వేదపండితులు సూచించిన సమయానికి గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల్లో నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్లలో కేడీపీ కింగ్స్ ఎస్వీయూత్, అంబేడ్కర్ యూత్ వినాయక మండపాల వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


వేములవాడరూరల్ : ఎదురుగట్లలో కోలాటమాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


ముస్తాబాద్‌లో మట్టి వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు


గంభీరావుపేట: వినాయక చవితి వేడుకల్లో ఎస్సై, యువకులు


సిరిసిల్ల టౌన్ : ఆకట్టుకుంటున్న రెడ్డివాడ భారీ గణేశుడు


వేములవాడ అర్బన్: గొల్లపల్లెలో గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న చిన్నారులు


చందుర్తిలో కొలువుదీరిన లంబోదరుడు


బోయినపల్లి: తడగొండలో ..


తంగళ్లపల్లి: మండెపల్లి వృద్ధాశ్రమంలో వినాయకచవితి వేడుకలు..


వీర్నపల్లి మండలకేంద్రంలో..


ఎల్లారెడ్డిపేట: శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న ఎస్సై రమాకాంత్, యువకులు


రుద్రంగి: వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు

పీసీసీని కలిసిన కేకే


మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కేకే

సిరిసిల్లటౌన్/ముస్తాబాద్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన మహేశ్‌కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆదివారం కలిశారు. హైదరాబాద్‌లో ఆయనను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కేకేతోపాటు పార్టీ రాష్ట్ర నాయకుడు కనిమేని చక్రధర్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ సత్తు శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

మర్రిపల్లితో పీసీసీ అధ్యక్షుడికి అనుబంధం


బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు

వేములవాడరూరల్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌కు వేములవాడతో అనుబంధం ఉంది. మహేశ్‌కుమార్ అమ్మమ్మ గ్రామం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి. మర్రిపల్లి గ్రామానికి చెందిన జాగిరి ఈరయ్య–భూదవ్వ కుమార్తె ఎల్లవ్వ వివాహం నిజామాబాద్ జిల్లాకు భీంఘల్ మండలం రహత్‌నగర్ గ్రామానికి చెందిన బొమ్మ గంగారాంతో జరిగింది. బొమ్మ గంగారాం–ఎల్లవ్వ కుమారుడు మహేశ్‌కుమార్ కాగా మర్రిపల్లితో బంధం ఉంది. ఆయన పీసీసీ అధ్యక్షుడిగా నియామకం కావడంతో అమ్మమ్మ ఊరైన మర్రిపల్లితో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేశంతో పాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

నియామకంపై హర్షం

వీర్నపల్లి: రాష్ట్ర కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌కు నియామకం పట్ల మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం రవీందర్, మండల కోఆర్డినేటర్ అక్క శ్రీను యాదవ్, సీనియర్ నాయకులు జనార్దన్, భూక్య సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బోయినపల్లి: మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన తోడేటి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సభ్యులు ఆదివారం రూ.5,200 ఆర్థికసాయంగా అందజేశారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, రమేశ్, ప్రశాంత్, హరీశ్, ఆనందం, లక్ష్మణ్ తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని తారకరామనగర్‌లో జిల్లా పౌర సమాచార సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాకారులు ఆదివారం పరిసరాల పరిశుభ్రతపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వాహనాల్లో అందించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతురుణ మాఫీని అర్హులైనవారు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ లత మధు, కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, రామచంద్రం, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇల్లంతకుంట: మండలంలో సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిపల్లెలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరుకావాలన్నారు.

వాలీబాల్ పోటీలు


గెలుపొందిన జట్టుకు బహుమతి అందిస్తున్న మహేశ్

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా కచ్చకాయల మహేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు రూ.2వేలు, రెండో జట్టుకు రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దొబ్బల సంజీవ్, బుర్ర రమేశ్‌గౌడ్, వంగాల జగదీశ్, ఊరడి ప్రశాంత్, మహేశ్, అరుణ్, దిలీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావహుల ఎదురుచూపులు

- వేములవాడ మార్కెట్ పాలకవర్గం ఏర్పాటుపై ఆశలు


వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయం

వేములవాడరూరల్: మార్కెట్ కమిటీల పాలకవర్గాన్ని ప్రభుత్వం ఇటీవల నూతనంగా కొన్ని మార్కెట్‌లను ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించకపోవడంతో ఇప్పటికే పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహులకు నిరాశే ఎదురైంది. జిల్లాలో ఇటీవల కొన్ని మార్కెట్ కమిటీల చైర్మన్లను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆశావహులు నేడో రేపో పాలకవర్గం ప్రకటిస్తారని ఆశిస్తుండగా జిల్లాలో కొన్నింటికి మాత్రమే ప్రభుత్వం ప్రకటించి వేములవాడ మార్కెట్‌ను ప్రకటించకపోవడంతో పదవుల కోసం ఎదురుచూసే పలువురు నాయకులు నిరాశలో ఉన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నెలరోజుల క్రితమే నామినేటెడ్ పదవుల కోసం చర్చించి తనకు ప్రతిపాదనలు ఇస్తే ప్రకటిస్తామని తెలిపిన విషయం తెలిసిందే. కానీ వేములవాడ మార్కెట్ కమిటీ కోసం రూరల్ మండలంలోని బొడ్డు రాములు, రొండి రాజు, ఎడపెల్లి అనిల్, నేదూరి శ్రీనివాస్ ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. వీరితో పాటు అర్బన్ మండల నాయకులు, పట్టణంలో ఉన్న సీ నియర్లు ఈ పదవి కోసం పోటీపడుతున్నారు.

పోటీ పెరగడంతోనే..

జిల్లాలో కొన్ని మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం చైర్మన్లను ప్రకటించగా వేములవాడ మార్కెట్ కమిటీ మాత్రం ప్రకటించలేదు. స్థానిక పంచాయతీ ఎన్నికలు తొందరర్లోనే వస్తాయని సంకేతాలు రావడంతో మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని కావాలనే ఆపినట్లు చర్చించుకుంటున్నారు. మార్కెట్ చైర్మన్ కోసం ఇప్పటికే చాలామంది తనకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ విప్‌ను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోటీ పెరగడంతో పంచాయతీ ఎన్నికల ముందు ప్రకటిస్తే పార్టీలో విబేధాలు వస్తాయన్న ఉద్దేశంతో నిలిపివేసినట్లు చర్చించుకుంటున్నారు. ఇటీవల రాష్ట్రంలో మరో ఐదు మార్కెట్‌యార్డులకు పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందులో జోగులాంబ, గద్వాల, ఆలంపూర్‌తో పాటు జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి, ధర్మపురి, సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను ప్రకటించింది. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 44 మార్కెట్ కమిటీలకు పాలకవర్గాన్ని నియమించింది. జిల్లాలోనే అత్యధిక ఆదాయం ఉన్న గ్రేడ్–1 మార్కెట్ గల వేములవాడ మార్కెట్ కమిటీకి మాత్రం పాలకవర్గాన్ని నియమించకపోవడంతో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నిరాశ చెందుతున్నారు. వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అయోమయం నెలకొంది.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	07	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	06	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	11	672
పార్వతీపురం సాధారణ	09	336

– వేములవాడ

ప్రభుత్వ విప్‌ను కలిసిన కల్యాణ్ చక్రవర్తి

సిరిసిల్లటౌన్: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రభుత్వ ప్లీడర్ కల్యాణ చక్రవర్తి కలిశారు. ఆదివారం వేములవాడలోని ఆది నివాసంలో మర్యాద పూర్వకంగా కలవగా కల్యాణ చక్రవర్తిని ఆయన అభినందించారు.

శంకర్ గౌడ్‌కు అభినందన

వేములవాడ : ఈనెల 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రకటించింది. ఇందులో జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం) గా పనిచేస్తున్న పాకాల శంకర్‌గౌడ్ స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాకాల శంకర్‌గౌడ్‌ను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.

కొనసాగుతున్న నీటి విడుదల

ఇల్లంతకుంట: మండలంలోని అంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టులో ప్రస్తుతం 2.85 టీఎంసీల నీరు నిలవ్వఉండగా మిడ్‌మానేరు నుంచి 6,400 క్యూసెక్కుల నీరు అన్నపూర్ణ ప్రాజెక్టులోకి వస్తోంది. 6,600 క్యూసెక్కుల నీరు అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తుంది. సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్ ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోస్తున్నట్లు ప్రాజెక్ట్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.



కోనరావుపేట: మండలంలోని కనగర్తి ఎస్సీ కాలనీలో పాడుబడ్డ బావి ప్రమాదకరంగా మారింది. వర్షాలకు నీరు నిండి పచ్చగా మారింది. దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే బావిని పూడ్చివేయాలి.
– లింగంపెల్లి ప్రసాద్, కనగర్తి

సంప్రదించాల్సిన అధికారి: అరిఫ్ పాషా, మండల పంచాయతీ అధికారి, ఫోన్ నెంబర్ : 9989249855

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

విద్యాశాఖ కమిషనర్‌ను కలిసిన నాయకులు

ముస్తాబాద్: విద్యాశాఖ కమిషనర్‌గా నియామకమైన ఆకునూరి మురళిని సచివాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కనమేని చక్రధర్‌రెడ్డి తెలిపారు. విద్య పేద, మధ్య తరగతి ప్రజలతోపాటు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

తెగిన రోడ్డుకు మరమ్మతులు

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట గ్రామాల మధ్య మూలవాగుపై ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు వరదలతో కొట్టుకుపోయింది. దీంతో మాజీ సర్పంచ్ మ్యాకల భూమయ్య ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

అమరేందకు అభినందన

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో యువజన సంఘాల నాయకుడు ఉప్పల అమరేందర్ రూ.15వేలతో ఆదివారం విద్యుత్ దీపాలు అమర్చారు. గ్రామంలో పాత వాడకట్టు, ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేవు. దాదాపు 25 స్తంభాలకు జీపీ సిబ్బందితో విద్యుత్ దీపాలను అమర్చారు. ఆయనతోపాటు యువజన సంఘ సభ్యులు అన్నాడి నరేందర్ రెడ్డి, ఏగుర్ల దత్తు, జీపీ సిబ్బంది ఉన్నారు. అనంతరం అమరేందర్‌ను పలువురు అభినందించారు.